ఎలగందల్ టైమ్స్
సంపుటి: 02
సంచిక: 181
ప్రతి అక్షరం ప్రజల కోసం..
తెలుగు దినపత్రిక | కరీంనగర్ | మంగళవారం 24 డిసెంబర్ 2024 | పేజీలు 6



### కార్పొరేటర్ రాపర్తి విజయ కుటుంబానికి

## కేంద్ర మంత్రి పరామర్శ

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం సాయంత్రం కరీంనగర్ లోని 58వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి విజయ ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించారు. రాపర్తి విజయ భర్త వెంకటేశం వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈ నేపథ్యంలో రాపర్తి విజయ నివాసానికి వెళ్లిన బండి సంజయ్ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కాపువాడకు వెళ్లిన బండి సంజయ్ తన సమీప బంధువు కరవత్తుల అనిల్ నివాసానికి వెళ్లారు. జయప్రద ఇటీవల అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో అనిల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కాపువాడలో ఇటీవల మరణించిన ఆకుల స్వరూప నివాసానికి వెళ్లిన బండి సంజయ్ ఆమె కుటుంబ సభ్యులను కలిశారు. అనంతరం రామడుగు మండలం గోపాల్ రావు పేట వెళ్లిన కేంద్ర మంత్రి ఇటీవల మరణించిన బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొన్నం శ్రీనివాస్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు.





2

# సంక్రాంతి కానుకగా రైతు భరోసా!

### జిల్లావ్యాప్తంగా 1,90,000 రైతులు

- అర్హులైన రైతులందరికీ సాయం
- కాంగ్రెస్ సర్కారు ప్రత్యేక దృష్టి
- విధివిధానాలు దాదాపు కొలిక్కి..
- సాగు చేస్తేనే భరోసా
- రైతులు, రైతు సంఘాల నుంచి మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయ సేకరణ
- జిల్లా రైతాంగంలో ఆనందోత్సాహం
- మూడు లక్షల 50 వేల ఎకరాల భూమి

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'రైతు భరోసా' పథకాన్ని సంక్రాంతి కానుకగా అందించనుంది కాంగ్రెస్? సర్కారు. ఈ నేపథ్యంలో విధి విధానాలను కొలిక్కి తీసుకువచ్చే పనులను స్పీడప్? చేసింది. అర్హులైన రైతులందరికీ పెట్టుబడి సాయం దక్కే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పెండింగ్?లో ఉన్న భరోసా అందనుండడంతో జిల్లా రైతుల్లో ఆనందోత్సహం వెల్లువిరుస్తున్నది. ఇటీవల జరిగిన శాసన సభ సమావేశాల్లో జనవరి నుంచే రైతు భరోసాను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంటలు సాగు చేసేవారికే రైతు భరోసా ఇవ్వాలనేది తమ ప్రభుత్వ నిర్ణయమని కరఖండీగా తేల్చి చెప్పారు. గత బీఆర్?ఎస్? ప్రభుత్వ హయాంలో.. సాగు చేసినా, చేయకపోయినా రైతుబంధును అందించారు. నిజమైన రైతులు, సాగు చేసే వ్యవసాయ భూములకే రైతు భరోసా అందించాలని సర్కారు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. భరోసా సాయం ఎక్కడా దుర్వినియోగం కాకుండా రైతులు వ్యవసాయానికే ఉపయోగించుకునేలా జాగ్రత్తలు తీసుకుంటున్నది.

## 10 నిమిషాల్లో 63 అంశాలు

- చర్చించకుండానే ఎలా ఆమోదం
- రద్దుచేయాలని రవీందర్ సింగ్ డిమాండ్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశ నిర్వహణ తీరును మాజీ మేయర్, 51వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ తప్పుపట్టారు. ఏజెండా అంశాలను సమగ్రంగా చర్చించిన తర్వాత ఆమోదం తెలుపడానికి బదులు కేవలం మూడు అంశాలను మాత్రమే చర్చించి మిగతావన్నీ ఆమోదం లభించినట్టేనని ప్రకటించుకోవడం సరికాదన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. 38 అంశాలతో కూడిన ఏజెండాపై చర్చించేందుకు శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారని.. జీరో అవర్ తర్వాత కేవలం మూడు అంశాలను మాత్రమే సమావేశంలో చదివి వినిపించారని రవీందర్ సింగ్ వివరించారు. మిగతా అంశాల గురించి ఎలాంటి చర్చ లేకుండా ఆమోదం లభించిందని మినిట్స్ బుక్ లో పొందుపరుచుకోవడం చట్ట విరుద్ధమని రవీందర్ సింగ్ స్పష్టం చేశారు. జాతీయ గీతం పాడటానికి కేవలం పది నిముషాల ముందే 63 అంశాలతో కూడిన టేబుల్ ఏజెండాను తెరపైకి తీసుకువచ్చారని అన్నారు. కేవలం పది నిముషాల్లో 63 అంశాలపై చర్చించడం ఎలా సాధ్యపడుతుందని ఆయన ప్రశ్నించారు. ఆయా అంశాలలో లోపాలు ఉన్నాయని తెలిసినా కూడా ఆమోదం లభించిందని ప్రకటించుకోవడం నిబంధనలను అతిక్రమించడమేనని స్పష్టం చేశారు. వెంటనే సమావేశం చర్చించిన మూడు అంశాలను మినహాయించి మిగిలిన అంశాలన్నింటికీ సభ్యుల ఆమోదం లేదని గుర్తించి రద్దు చేయాలని రవీందర్ సింగ్ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

## ప్రకంపనలు సృష్టించిన షెటర్ల కేటాయింపు వ్యవహారం

6


- వార్తా పత్రికల్లో ప్రముఖంగా రావడంతో అప్రమత్తం
- రంగంలోకి బల్దియా అధికారులు
- దిద్దుబాటు చర్యలకు ఉపక్రమణ
- లక్కీడ్రా, రిజర్వేషన్ ప్రాధాన్యత ప్రకారమే కేటాయిస్తాం
- ఇందులో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేదు
- కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పేయ్ వివరణ

కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ వెనుకల రేకుల కప్పుతో నిర్మించిన షాపుల కేటాయింపు వ్యవహారం పెద్ద దుమారమే లేపింది. ప్రకంపనలు సృష్టించింది. ఇటు అధికారులు హైరానా పడ్డారు. చివరకి వారే రంగంలోకి దిగి దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. బీఆర్ఎస్ నేతలు కొంత ఉక్కపోతకు గురయ్యారు. కొందరు ఆందోళన చెందారు. వీరే ప్రధానంగా అనుచరులకు ఇప్పిస్తున్నారనే వాదన ప్రధానంగా వినిపించింది. ఇందుకు కోసం పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో సీక్రెట్‌గా అనర్హులకు షాపులు అందించేందుకు మున్సిపల్ అధికారులు రంగం చేసినట్లు సోమవారం ప్రముఖంగా వార్త ప్రతికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో అధికారులు రంగంలోకి దిగారు.

# సంక్రాంతి కానుకగా రైతు భరోసా..!

- అర్హులైన రైతులందరికీ సాయం..
- కాంగ్రెస్? సర్కారు ప్రత్యేక దృష్టి..
- విధివిధానాలు దాదాపు కొలిక్కి..
- సాగు చేస్తేనే భరోసా..
- రైతులు, రైతు సంఘాల నుంచి
- మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయ సేకరణ
- వానకాలం నుంచి పంటల బీమా అమలు
- జిల్లా రైతాంగంలో ఆనందోత్సాహం
- జిల్లావ్యాప్తంగా 1,90,000 రైతులు..
- సుమారు మూడు లక్షల 50 వేల ఎకరాల భూమి..






కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'రైతు భరోసా'పథకాన్ని సంక్రాంతి కానుకగా అందించనుంది కాంగ్రెస్? సర్కారు. ఈ నేపథ్యంలో విధి విధానాలను కొలిక్కి తీసుకువచ్చే పనులను స్పీడప్? చేసింది. అర్హులైన రైతులందరికీ పెట్టుబడి సాయం దక్కే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పెండింగ్?లో ఉన్న భరోసా అందనుండడంతో జిల్లా రైతుల్లో ఆనందోత్సహం వెల్లువిరుస్తున్నది. ఇటీవల జరిగిన శాసన సభ సమావేశాల్లో జనవరి నుంచే రైతు భరోసాను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంటలు సాగు చేసేవారికే రైతు భరోసా ఇవ్వాలనేది తమ ప్రభుత్వ నిర్ణయమని కరఖండీగా తేల్చి చెప్పారు. గత బీఆర్?ఎస్? ప్రభుత్వ హయాంలో.. సాగు చేసినా, చేయకపోయినా రైతుబంధును అందించారు. నిజమైన రైతులు, సాగు చేసే వ్యవసాయ భూములకే రైతు భరోసా అందించాలని సర్కారు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. భరోసా సాయం ఎక్కడా దుర్వినియోగం కాకుండా రైతులు వ్యవసాయానికే ఉపయోగించుకునేలా జాగ్రత్తలు తీసుకుంటున్నది. ఇటీవల శాసనసభ సమావేశాల్లో రైతు భరోసా పథకంపై కాంగ్రెస్? ప్రభుత్వం అన్ని పక్షాల అభిప్రాయాలను స్వీకరించింది. ఇప్పటిదాకా రైతు భరోసా అమలు జరిగిన తీరు, పీఎం కిసాన్ పథకం మార్గదర్శకాలు తదితర అంశాలపై ఒక పత్రాన్ని ప్రభుత్వం సభ ముందు ఉంచింది. సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నేత కేటీఆర్, బీజేపీ పక్ష ఉపనేత పాయల్ శంకర్, సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు, మజ్లిస్ పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ తదితరులు ఈ పథకంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. కాగా, శాసనసభ్యులందరి అభిప్రాయాలను సేకరించి, వాటిని క్రోడీకరించి ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘానికి సర్కారు అందించనుంది. ఆ తర్వాత దీనిని మంత్రివర్గంలో చర్చించి, రైతు భరోసా విధి విధానాలపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఆ పనులను స్పీడప్? చేసే పనిలో ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. రైతు భరోసా విధి విధానాలపై ఎమ్మెల్యేలు ఇంకా సూచనలు, సలహాలు ఇవ్వవచ్చని, మార్గదర్శకాలు రూపొందించే క్రమంలో వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అదే విధంగా వచ్చే వర్షాకాలం నుంచే పంటల బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన సబ్సిడీలు, వ్యవసాయ యాంత్రికీకరణను తిరిగి పునరుద్ధరించనున్నది.

### జిల్లాలో మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయల సేకరణ..

జూన్?లో మంత్రివర్గ ఉపసంఘం కరీంనగర్?లో పర్యటించింది. జిల్లా ఇన్?చార్జి మంత్రి ఉత్తం కుమార్? రెడ్డి, ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్? బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్?, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్?రావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి పర్యటించారు. రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, పలువురు నుంచి రైతు భరోసాపై క్షుణ్ణంగా అభిప్రాయాలు సేకరించారు. బహిరంగంగా వారి సూచనలు, సలహాలను స్వీకరించారు. అదే విధంగా రాత పూర్వకంగానూ అభిప్రాయాలను సేకరించారు. సమావేశంలో ఇప్పటికే పలు జిల్లాల్లో పర్యటించి.. రైతుల, సహకార సంఘాల అభిప్రాయాలు తీసుకుందని చెప్పారు. రైతులు అధికంగా బడా వ్యాపారులు, రియల్? ఎస్టేట్? భూములకు, గుట్టలు, కొండలకు, బీడు భూములకు రైతు భరోసా ఇవ్వవద్దని అభిప్రాయ పడ్డారు. దాదాపు 5 ఎకరాల నుంచి 15 ఎకరాలు వ్యవసాయ రైతులకు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం పలహారం పంచినట్టు రైతు బంధు సాయం అందించిందని రైతులు ఆరోపించారు. అలా దుర్వినియోగం కాకుండా అసలైన రైతులకే అందాలనే చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు ప్రభుత్వం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నది.

### ప్రతి యేటా రూ.360 కోట్ల వరకు పెట్టుబడి సాయం..

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతులకు రైతుభరోసా పేరిట పెట్టుబడి సాయంగా ఎకరాకు 7.500 రూపాయలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా ఆ హామీ అమలుకు నోచుకోలేదు. తాజాగా వ్యవసాయశాఖ మంత్రి చేసిన ప్రకటనతో రైతుల్లో ఆశలు చిగురించాయి. సంక్రాంతి నుంచి ఈ పథకాన్ని అమలులోకి తీసుకువస్తామని ఆయన వెల్లడించడంతో ఈ యాసంగిలో పెట్టుబడి సాయం అందనుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 1,90,000 రైతులకు సుమారు మూడు లక్షల 50 వేల ఎకరాల భూమి ఉన్నది. ప్రతి ఏటా రెండు సీజన్లో 350 కోట్ల నుంచి 360 కోట్ల రూపాయల పెట్టుబడి సాయం జిల్లా రైతులకు అందేది. 2024 వానాకాలం, యాసంగి సీజన్లో ఈ సాయం రైతులు అందుకోలేకపోయారు. 2018లో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఎకరాకు ఐదు వేల రూపాయల పెట్టుబడి సాయాన్ని అందించడానికి రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు. 2018 నుంచి 2023 వరకు 12 పంట కాలాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకం కింద పెట్టుబడి సాయం అందిస్తూ వచ్చింది.

ప్రతి సీజన్లో 170 కోట్ల నుంచి 180 కోట్ల రూపాయల పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ అయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పెట్టుబడి సాయాన్నిఎకరాకు 7,500లకు పెంచి అందించాలని నిర్ణయించింది. రెండు పంటలకు రూ.15వేలు ఇవ్వనున్నారు. బీఆర్ఎస్ హయాంలో సాగులో లేని భూములకు, రియల్ ఎస్టేట్ భూములకు, వందల ఎకరాలు ఉన్న భూస్వా ములకు రైతుబంధు సాయం అందించడంతో ప్రభుత్వ నిధులు బడాబాబుల జేబుల్లోకి వెళ్లాయనే విమర్శలు వచ్చాయి.

ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని నియమించి రైతుల అభిప్రాయాలు సేకరించింది. పార్లమెంట్ ఎన్నికలు, ఇతరత్రా కారణాల నేపథ్యంలో కేబినెట్ సబ్? కమిటీ అన్ని జిల్లాల్లో పర్యటించి నివేదిక ఇవ్వలేక పోయింది. సంక్రాంతి నుంచి రైతుభరోసా పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో త్వరలో సబ్ కమిటీ నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించనుంది. వచ్చే సమావేశంలో కేబినెట్ సమావేశంలో ఈ పథకం అమలుకు ఆమోదముద్ర వేయనున్నారు. 2024-25 యాసంగి సీజన్?కు రైతులకు ఎకరాకు 7,500 చొప్పున రైతు భరోసా సాయం అందనున్నది. ప్రస్తుతం జిల్లాలో 3.5 లక్షల ఎకరాల సాగు భూమి ఉన్నది. పెద్ద, చిన్న రైతులు అని తేడా లేకుండా అందరు రైతులకు రైతుభరోసా సాయం అందిస్తే జిల్లా రైతులకు 262.5 కోట్ల రూపాయల సాయం అందనున్నది.

### బోనస్ తో మంచి ప్రయోజనం..

రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం సన్న వరి రకాలను పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ. 500ల బోనస్ ను అందిస్తున్నది. సన్న వరి రకాలకే కాకుండా అన్ని రకాల వరి ధాన్యంపై బోనస్ ఇవ్వాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పెట్టుబడి సాయంగా ఎకరాకు 7,500 రూపాయలు ఇవ్వడానికంటే క్వింటాల్?కు రూ.500 ల బోనస్ ఇవ్వడమే తమకు ఎక్కువ ప్రయోజనం చేకూర్చుతుందని రైతులు పేర్కొంటున్నారు. జిల్లాల్లో 40 శాతం సాగు భూముల్లో కౌలు రైతులే పంటలు పండిస్తున్నారు. పండించిన ధాన్యానికి బోనస్ ఇస్తే కౌలు రైతులు లాభపడతారు. భూములు సాగు చేయకున్నా పెట్టుబడి సాయం, కౌలు పొందుతూ భూ యజమానులు లాభపడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. బోనస్ ఇవ్వడం ద్వారా కౌలు రైతులు ప్రయోజనం చేకూరుతుంది. కౌలు రైతులకు రైతు భరోసా అందిస్తారా.. లేక భూ యాజమానులకు ఇస్తారా.. ప్రభుత్వం నిర్ణయంపై ఆధారపడి ఉంది. కౌలు రైతులను ఆదుకుంటామని ఎన్నికల ముందు కాంగ్రెస పార్టీ హామీ ఇచ్చింది. ఆ హామీని నిలబెట్టుకుంటుందా.. లేదా చూడాలి మరి.. రైతు భరోసా అందించే కృత నిశ్చయంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఆ మేరకు మంత్రి వర్గ ఉప సంఘం నివేదిక సమర్పించడం, విధి విధానాలు రూపొందించే పనులను సర్కారు స్పీడప్? చేసింది.

### రైతులకు కేటీఆర్? బహిరంగ లేఖ

కాంగ్రెస్ తీరు చూస్తుంటే రైతు భరోసాకు కొర్రీలు పెట్టి సగానికి సగం ఎగ్గొట్టే ఆలోచనలో ఉన్నట్లు అర్థమవుతున్నదని రైతులకు కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. రైతు భరోసాను సగం సగం అమలు చేసి రైతులను నిండా ముంచేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ తీరుపై రైతులు జాగ్రత్తగా ఉండాలని, ఇప్పుడు మేల్కోకపోతే భరోసా ఉండదని, గోస మాత్రమే మిగులుతుందన్నారు. "రైతుబంధుకు కేసీఆర్ రూ.10 వేలే ఇస్తున్నడు.

తాము అధికారంలోకి వస్తే రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ నేతలు ఇంటింటికీ తిరిగి గ్యారంటీ కార్డులు పంచారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఏడాదవుతున్నా రైతుభరోసా ఇవ్వలేదు. ఒక్కో రైతుకు ఒక్కో ఎకరానికి ప్రభుత్వం రూ.17,500 బాకీ పడింది. హక్కుగా రావాల్సిన సొమ్మును రైతులు ఎట్టిపరిస్థితుల్లోనూ వదులుకోవద్దు" అని కేటీఆర్ పేర్కొన్నారు. అలాగే, కేబినెట్ సబ్ కమిటీ పేరుతో ఇన్నళ్లూ రైతుభరోసాపై కాలయాపన చేశారని కేటీఆర్ ఆరోపించారు. పన్ను కట్టే వాళ్లకు, పాన్ కార్డు ఉన్నోళ్లకు రైతుబంధు కట్ చేస్తామని పత్రికల్లో వార్తలు రాయించారని ఆరోపించారు. లక్ష లాది మంది ఉద్యోగులకు భూమితో ఉన్న బంధాన్ని తెంచేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.

# రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమవుతోంది

- ఇచ్చిన హామీ మేరకు మోదీ ప్రభుత్వం 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తోంది
- నేటితో 9.25 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశాం
- తన చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందించిన కేంద్ర మంత్రి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమవుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఉద్యోగాల కోసం వేలాది మంది నిరుద్యోగ యువత ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి కోచింగ్ తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను హైదరాబాద్ లోని అశోక్ నగరలో తినతినడికి తిండిలేక పస్తులుంటూ ఒక్కపూట భోజనమే తింటూ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న వాళ్లను ఎంతో మందిని చూశానన్నారు. ఈ తరుణంలో మోదీ ప్రభుత్వం కేంద్ర శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తుండటం హర్షణీయమన్నారు. 10 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని గతంలో ప్రధానమంత్రి మోదీ మాట ఇచ్చారని, దానికి కట్టుబడి నేటి వరకు 'రోజ్ గార్ మేళా' పేరుతో 9.25 లక్షల మందిని నియామక పత్రాలను అందజేశామన్నారు. ఈ ఒక్కరోజే దేశవ్యాప్తంగా 71 వేల మందికి నియామక పత్రాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈరోజు హైదరాబాద్ లోని హకీంపేట నేషనల్ ఇండస్ట్రియల్ అకాడమీలోని అంతరిక్ష కేంద్రం ఆడిటోరియంలో నిర్వహించిన 'రోజ్ గార్ " మేళా కార్యక్రమానికి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఎన్ఐఎస్ఏ డైరెక్టర్ సునీల్ ఇమ్మాన్యుయెల్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసబాబుతోపాటు పలువురు పోలీస్ ఉన్నతాధికారులు, ఉద్యోగ పత్రాలు అందుకోబోతున్న 300 మందికిపైగా అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు..ఈరోజు దేశవ్యాప్తంగా 71 వేల మంది నియామక పత్రాలు అందుకునే కార్యక్రమం. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఇష్టమైన కార్యక్రమం రోజ్ గార్ మేళా. ప్రధాని మోదీ గారు. 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జేఏసీ కృషి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ 14వ రోజు నిరసన దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షాశిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి టి జీ ఓ జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ టిఎన్జిఓ జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు కిరణ్ కుమార్ రెడ్డి రాగి శ్రీనివాస్ నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు కోట రామస్వామి శంకర్ డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు వెంకన్న పెన్షన్ల సంఘం అధ్యక్షుడు పెండ్యాల కేశవరెడ్డి టీజీ ఓ నాయకులు రోహిత్ పట్టణ అధ్యక్షులు సర్దార్ హరిమిందర్ సింగ్ సహా అధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి గంగారపు రమేశ్ మాన్మిత్ సింగ్ నేరెళ్ల కిషన్ పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మీ సమస్యల పరిష్కారానికి ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ఏలూరు శ్రీనివాసరావు గార్ల ద్వారా ప్రభుత్వానికి తీసుకువెళ్లి మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తామని గత ప్రభుత్వంలో ఉద్యోగులు ఎన్నో రకాల గోసలు పడ్డారని జీతాలు సమయానికి రాక సివిల్ స్కోర్స్ పడిపోయి ఎన్నో రకాల బాధలు అనుభవించారని గత ప్రభుత్వంలో ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగులకు మధ్య వైశ్యామ్యాలు సృష్టించి ప్రభుత్వ ఉద్యోగులపై భౌతిక దాడులకు కూడా పురి గొలిపారు అని ఆశాస్త్రీయంగా జోన్ల విభజన చేశారని 317 జీవో తీసుకొచ్చి స్థానికతను తుంగలో తొక్కారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటివి జరగకుండా పరిస్థితి చాలా దయనీయంగా దీనంగా ఉందని మెరుగు పడగానే పరిష్కరిస్తానని ధన్యవాదాలు కృతజ్ఞతలు.

# టోర్నమెంట్ లతో క్రీడా ప్రతిభ వెలికితీత



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోగల క్రీడాప్రతిభను వెలికితీసేందుకు టోర్నమెంట్ తోడ్పడతాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే క్రికెట్ కప్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ఈ క్రీడాపోటీలు తోడ్పతాయని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడారంగ అభివృద్ధికి చిత్తశుద్ధితో పాటుపడుతున్నారని, అందులో భాగంగానే ప్రతీ జిల్లా కేంద్రంలోనే కాకుండా నియోజకవర్గ కేంద్రాల్లో స్టేడియాలను ఏర్పాటు పూనుకున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే క్రికెటర్లు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ క్రీడాకారులను పరిచయం చేసుకోవడమే కాకుండా కొంత సేపు బ్యాటింగ్ కూడా చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## వింధ్యావ్యాలీలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:జిల్లా కేంద్రంలోని మెహర్ నగర్ వింధ్యావ్యాలీ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీ ప్రకాష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన క్రీస్తు జననం నాటిక అందర్నీ ఆకర్షించింది. విద్యార్థులు క్రిస్మస్ వేడుకలలో పాల్గొని పలు గీతాలను ఆలపించి, నృత్యాలు చేశారు. అలాగే క్రిస్మస్ తాత శాంటాక్లాస్ వేషధారణలో విద్యార్థులు పలువురికి బహుమతులను, స్వీట్స్, చాక్లెట్లను పంపిణీ చేశారు. కాగా పలువురు విద్యార్థులు ప్రదర్శించిన వివిధ వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వింధ్యావ్యాలీ పాఠశాల వైస్ చైర్మన్ రామవరం పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పీవీ సేవలు చిరస్మరణీయం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:భారత మాజీ ప్రధాని పి.వి. నరసింహా రావు గొప్ప రాజనీతిజ్ఞుడు, న్యాయవాది, పాత్రికేయుడు, బహుభాషా కోవిదుడు, తొలి తెలుగు ప్రధాని, మన జిల్లా వాసి కావడం, మన తెలుగు జాతికి ఎంతో గర్వకారణమని వక్తలు అభిప్రాయపడ్డారు.తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం మరియు బ్రాహ్మణ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సంస్థ కార్యాలయంలో పీవీ నరసింహారావు పదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో వక్తలు మాట్లాడుతూ పి.వి. నరసింహారావు 1991లో మనదేశ ఆర్థిక సంక్షోభ సమయంలో వివిధ ఉదారవాద సంస్కరణలను ప్రవేశపెట్టి దేశం దివాలా తీయకుండా రక్షించిన మహనీయుడని, ఆయన జీవితం ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు.

## రాష్ట్రంలో విద్యావ్యవస్థపై నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ పై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విద్యా శాఖకు ప్రత్యేక మంత్రి లేకపోవడం మూలంగా సమీక్షలు లేక గందరగోళ పరిస్థితిలో విద్యారంగం ఉందని, రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న సమస్యలు పరిష్కారం కావడంలేదని, రాష్ట్రంలో విద్య రంగానికి సంబంధించి ప్రత్యేక విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని, వచ్చే విద్యా సంవత్సరం ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు విద్యాశాఖ అధికారులు వత్తాసు పలుకుతున్నారని, శ్రీ చైతన్య నారాయణ కళాశాలల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సిఎం రేవంత్ రెడ్డి వెంటనే విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు.

## 'ప్రజావాణి' దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను.. నిర్లక్ష్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), నగర పాలిక కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 333 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఇబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా అర్హులైన పేదలకు లబ్ధి చేకూర్చాలన్నదే తమ లక్ష్యమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. సోమవరం ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థికంగా ఆదుకుంటున్నామన్నారు. ఈ పథకం ద్వారా అందిస్తున్న లక్షా 116 రూపాయల సాయం వారి ఆర్థిక అవసరాలను కొంత మేరకు తీర్చగలుతున్నదని ఆయన చెప్పారు. ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల తహసీల్దార్ ఎంఏ ఫారుఖ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు పసుల వెంకటి, పార్టీ నాయకులు అంతగిరి వినయ్ కుమార్, ఎలగందుల ప్రతాప్, గుండ్రెడ్డి భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:స్థానిక తీగలగుట్టపల్లి అమ్మ గుడి ఎస్ వి జెసి బాలుర కళాశాలలో యోగా గంగోత్రి తెలంగాణ సంస్థ నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు ఘనంగా జరిపామని పోటీల నిర్వహకుడు యోగా గంగోత్రి జనరల్ సెక్రెటరీ కె ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపాడు. తెలంగాణ రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల నుండి 320 మంది పాల్గొని చక్కని ప్రతిభ కనపరిచారు ఫార్వర్డ్ బెండింగ్ బ్యాక్ బెండింగ్ బ్యాలెన్స్ మరియు ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్ అనే నాలుగు రకాల అంశాలు నిర్వహించారు. ఎస్ వి జె సి ద్రోణాచార్య అకాడమీ సౌజన్యంతో ఈ కార్యక్రమము నిర్వహించగా చైర్మన్ గంగోత్రి గౌరవ అధ్యక్షులు ఊట్కూరి మహిపాల్ రెడ్డి, అధ్యక్షులు రేవల్లి రాజలింగం కళాశాల డైరెక్టర్స్ ఎం.వి పాల్గొన్నారు.

# క్లినిక్ భవన నిర్మాణం చాలా సంతోషం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:మాజీ సైనికులకు సంబందించి ఎక్కడ ఎలాంటి ఇబ్బంది ఉన్నా మా నగరపాలక సంస్థ వెన్నంటి ఉండి సమస్యలు తీరుస్తుందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ అభివృద్ధి లో భాగంగా సోమవారం రోజు 35 వ డివిజన్ లో పర్యటించారు. సప్తగిరి కాలనీలో స్థానిక కార్పోరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి, మాజీ సైనికులతో కలిసి గతంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో 1.52 కోట్లతో ఈహెచ్ ఎస్ పాలి క్లినిక్ భవన నిర్మాణం కు భూమీ పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. భవన నిర్మాణ పనులను నాణ్యత తో డిజైన్ ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సంధర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... కుటుంబాలను వదిలి దేశ రక్షణ లో విశేష సేవలందిన మాజీ సైనికుల కోసం పాలి క్లినిక్ భవన నిర్మాణం చేయడం చాలా సంతోష కరం అన్నారు. పాలి క్లినిక్ భవన ఏర్పాటు వల్ల మాజి సైనికులకు వారి కుటుంబాలకు ఏదైనా ఆనారోగ్య సమస్యలు వస్తే పాలీ క్లినిక్ లో పరిక్షలు చేయించుకొని... సరైన వైద్యం తీస్కునే వీలిగా క్లినిక్ భవన నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. అందు బాటులో లేని వైద్యంతో హైదరాబాద్ లాంటి మహానగరం హాస్పిటల్స్ కు రిఫర్ చేస్కునేలా వెసులుబాటు ఉంటుందని తెలిపారు. దాదాపు గా 12 గుంటల స్థలాన్ని గతంలోనే ప్రభుత్వం కేటాయించి... ప్రస్తుతం సరైన నిధులు కేటాయించి పాలీ క్లినిక్ భవన నిర్మాణం చేయడం చాలా సంతోషం అన్నారు. భవన నిర్మాణం లో అన్ని రకాల సదుపాయాలు ఒకే చోట ఉండేలా భవన నిర్మాణం.. సరైన వైద్యం చేయించుకునేలా వీలుగా నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే ఈ భవనం లోనే ఒక క్యాంటిన్ సౌకర్యం కూడ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మాజీ సైనికులకు ఎక్కడ ఇబ్బందులు ఉన్న నగరపాలక సంస్థ పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. కిసాన్ నగర్ ప్రాంతంలో జరుగుతున్న కమ్యూనిటి హాల్ నిర్మాణం కు సహకారం అందించాలని మాజీ సైనికులు కోరడం జరుగిందని... వారి కోరిక ప్రకారం నగరపాలక సంస్థ పాలకవర్గంతో చర్చించి... తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# చింతకుంట విలీనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: చింతకుంట గ్రామాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లో కలపడానికి తక్షణమే నిలిపివేయాలని కోరుతూ చింతకుంట కెనాల్ వద్ద చింతకుంట గ్రామ ప్రజలు మరియు ఉపాధి హామీ కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున రాస్తారోకో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ భూక్యా తిరుపతి నాయక్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా గ్రామ సభ నిర్వహించకుండా ఏకపక్షంగా దొడ్డుదారిలో కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం కావడం వల్ల ఉపాధి హామీ కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని దాదాపు 1000 మంది కుటుంబాలు రోడ్డు మీద పడే పరిస్థితి ఏర్పడుతుందని అదేవిధంగా ఇంటి టాక్స్ అయినా అభివృద్ధి విషయంలో కూడా పూర్తిగా వెనుకబడి అభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు మరోపక్క రియల్ ఎస్టేట్ పెరిగి సామాన్యులు భూమి కొనలేని పరిస్థితి ఏర్పడుతుందని ఇది ముమ్మాటికీ చింతకుంట ప్రజలకు ఇబ్బంది తప్ప కరీంనగర్ మున్సిపల్ తో కలవడం వల్ల ప్రజలకు జరిగే లాభం ఏమీ లేదని గ్రామపంచాయతీ ఉండటం వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రాష్ట్ర ప్రభుత్వ నిధులు గ్రామపంచాయతీ నిధులతో అభివృద్ధి చేయడానికి దోహదపడుతది తప్ప కార్పొరేషన్ విలీనం ద్వారా అది సాధ్యం కాదని ఇప్పటికే గతంలో విలీనమైన గ్రామాలను పట్టించుకోకుండా అక్కడున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై అనేక సమస్యలతో సతమవుతావుతున్నారని వారికే సరైన నిధులు లేక ఇబ్బందులు పడతా ఉంటే ఈరోజు మా చింతకుంట గ్రామాన్ని కరీంనగర్లో కలపడం మూలంగా మరింత అభివృద్ధి కుంటుబడి మరి ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తూ గౌరవ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఈ విలీనియప్రక్రియను ఆపివేయాలని తక్షణమే ముఖ్యమంత్రి గారితో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి విలీనియా పక్రియను తక్షణమే నిలుపుదల చేయాలని సందర్భంగా డిమాండ్ చేస్తా ఉన్నాం చింతకుంట గ్రామంలో వేలాదిమంది ప్రజలు జీవనోపాధి లేఖ ఉపాధి హామీ పథకమే జీవన ఆధారంగా తమ కుటుంబం పోషించడం కోసం మరి ఉపాధి హామీ కార్మికులుగా పనిచేసుకుంటూ జీవిస్తున్నటువంటి ప్రజల నోట్లో మట్టి కొట్టే విధంగా మరి ఈరోజు తీసుకున్న ప్రభుత్వం ఈ నిర్ణయం చాలా బాధాకరమైన నిర్ణయం ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే నిలిపివేయడం కోసం ఉత్తర్వులు జారీ చేయాలని మరియు గ్రామ ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా గ్రామ సభ నిర్వహించకుండా ప్రజల సమస్యల పట్టించుకోకుండా తీసుకున్నటువంటి నిర్ణయం ఇది ప్రజా వ్యతిరేకమైనది ఐమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# సినిమా హీరోలు తప్పులను సరిదిద్దుకోవాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:సినిమా హీరోలు, సినిమా రంగం తప్పులను సరిదిద్దుకోవాలి తప్ప పెంచుకోకూడదని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. ఆయన సోమవారం విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. పుష్ప 2 సినిమా హీరో అల్లు అర్జున్ విషయంలో టిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు వస్తా, వాస్తవలను పక్కనపెట్టి పోలీసులను, ప్రభుత్వాన్ని నిందించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రాథమిక దర్యాప్తు జరిగిన తర్వాత ఏ 11 ముద్దాయి గా ఉన్న అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్టు చేసినప్పుడు న్యాయవాదులు కోర్టులో చెప్పే విషయాలను ఈ రెండు పార్టీల నాయకులు ప్రజాక్షేత్రంలో చర్చించినారని అన్నారు. జరిగిన తప్పు ను ఒప్పుకొని సమస్య ను పరిష్కరించుకోవాల్సింది పోయి అల్లు అర్జున్ ఈ రెండు పార్టీల మద్దతు చూసుకొని ఏకంగా ప్రెస్ మీట్ దార తనది అసలు తప్పే లేదని సమర్థించుకునే ప్రయత్నం వలన ఈ రోజు మొత్తం వ్యవహారాన్ని అంతా పోలీసులు వీడియో రూపంలో ఆధారాలతో బహిర్గతం చేసినారని తెలిపారు. సినిమా హీరోలు, సినిమా రంగమంతా గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే సినిమా అనేది ఒక ఎంటర్ టైన్మెంట్ , వ్యాపారం అంతేగాని నిజ జీవితం కాదన్నారు. ఏదైనా తప్పు జరిగినప్పుడు వెంటనే సర్దిద్దుకునే ప్రయత్నం చేయాలి తప్ప అహంకార ప్రదర్శన మంచిది కాదన్నారు. ఈ వ్యవహారాన్ని అంత వెనకేసుకు వస్తున్న బిజెపి కేంద్రమంత్రుల వ్యవహారం ఏమాత్రం కూడా బాగాలేదన్నారు. ప్రజలు కూడా ఎంటర్ టైన్మెంట్ కొరకు సినిమాలు చూడాలి తప్ప హీరోలకు ఫ్యాన్స్ అయిపోయి లేని సమస్యలు కొని తెచ్చుకోవద్దని సూచించారు. సినిమా హీరోలు ప్రజాక్షేమం కోరుకోవాలి తప్ప వారి వలన కొత్త సమస్యలు తీసుకు రాకూడదన్నారు. అటువంటప్పుడు చట్టం తన పని తాను చేస్తదని గ్రహించాలన్నారు. ఈ వ్యవహారాన్ని మరి వెనకేసుకొస్తున్న కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ పునర్ ఆలోచించుకోవాలనీ విజ్ఞప్తి చేశారు.

# లక్ష్మి గార్డెన్స్‌లో ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ తెలంగాణ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ అనంతరం మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్ధనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది అన్నారు మంత్రి పొన్న ప్రభాకర్ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుంది అని భవిష్యత్ లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వాలి అన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లో ఆర్డీవో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ గౌరవాన్ని పెంచేలా వారికి భవన నిర్మాణానికి స్థలం అప్పగించాలి అని మత విశ్వాసం ఏసు ప్రభువు యొక్క ఆలోచన విధానం ప్రేమ ఆప్యాయతలు ముందుకు తీసుకుపోతున్నం అని తెలిపారు. నిత్య నూతనంగా 2 వేల సంవత్సరాల క్రితం ఏసు ప్రభువు జన్మించినప్పటికి ఆయన ప్రార్ధనలు ప్రేమ ఆప్యాయతలతో ముందుకు పోతున్నాం అని మానవీయ విలువలతో అందరూ కలిసి ఉండి ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ ఆప్యాయతలు ముందుకు పోవాలి అన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్న ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోయేలా ఆశీర్వదించాలని ఆ ప్రభువును వేడుకుంటున్ననని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుండి అందరూ బాగుండాలి ,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుండి హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్‌లో నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:గంగాధర బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నీటి సమస్య ఉందని స్కూల్ ప్రిన్సిపాల్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారి దృష్టికి తీసుకు వెళ్ళగానే తక్షణమే స్పందించి బోర్వెల్ పంపించిన విషయం తెలిసిందే, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈరోజు బోర్ ప్రారంభించి విద్యార్థుల నీటి సమస్య తీర్చారు.తదనాంతరం విద్యార్థులు మరియు అధ్యపకులతో మాట్లాడి హాస్టల్ పరిస్థితులు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు గురుకుల హాస్టళ్లను నిర్వీర్యం చేసారని నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ మెరుగుకోసం పాటు పడతామని , హాస్టళ్లలో ఎలాంటి సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,రామిడి రాజిరెడ్డి ,రోమాల రమేష్, వొడ్నాల యగ్నేష్, దోర్నాల శ్రీనివాసరెడ్డి, సత్తు కనకయ్య,జాగిరపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన సుడా చైర్మన్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు చేశారు. రూపాయలు పది లక్షలతో మహిళా సమాఖ్య భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు. అనంతరం ఆరు లక్షల వ్యయంతో అయిదు కూడళ్ళలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజల కోరిక మేరకు అవసరమైన దగ్గర అభివృద్ధికి నిధులు వెచ్చిస్తున్నామని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలాంటివని త్వరలో రేషన్ కార్డులు కూడా ఇవ్వబోతున్నామని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మడుపు మోహన్,బానోతు శ్రవణ్ నాయక్,పిట్టల రవీందర్,డిఈ రాజేంద్ర ప్రసాద్,కంకణాల అనిల్ కుమార్, శంకరయ్య, లక్ష్మీనారాయణ, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమిషనర్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్::కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని గంగాధర పోలీస్ స్టేషన్ ను శుక్రవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేసారు.హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారు చేస్తున్న విధులు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకుని, త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాలను సందర్శించి ప్రజలతో మాట్లాడాలన్నారు. పోలీసుస్టేషన్ పరిధిలోని ప్రతీ గ్రామానికి పోలీసు సిబ్బందిని కేటాయించాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. గంగాధర పోలీసుస్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఎస్సై నరేందర్ పాల్గొన్నారు.

## సమాజంలో సామరస్యం వెల్లి విరియాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: సమాజంలో సామరస్యం వెల్లివిరియాలంటే యేసు బోధనలను ఆచరించటమే మార్గమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎల్.ఎం.డీ కాలనీలోని అరుంధతీ ఫంక్షన్ హాల్ లో సోమవారం రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన నియోజకవర్గస్థాయి ముందస్తు క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

## మల్టీపర్పస్ పార్క్‌కు అబ్దుల్ కలాం పేరు పెట్టాలి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:నగరంలోని ముకరంపుర ప్రాంతంలో ఆధునిక హంగులతో నిర్మించిన మల్టీపర్పస్ పార్క్ కు దివంగత భారత మాజీ రాష్ట్రపతి, మిసైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పార్క్ గా నామకరణం చేయాలని ఎంఐఎం పార్టీ కో ఆప్షన్ సభ్యురాలు రాఫియా సుల్తానా జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. మల్టీపర్పస్ పార్క్ త్వరలో ప్రారంభం కాబోతున్న.. ఈనేపథ్యంలో భారత మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త, దేశానికి ఎన్నో శాస్త్ర వైజ్ఞానిక పరికరాల అందించిన మహెూన్నతుడు, భారతదేశ ఘన కీర్తిని, విశ్వం నలుమూలల చాటేలా మిసైల్ మ్యాన్ దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరును పెట్టాలని నేను ఎంఐఎం పార్టీ కోఆప్షన్ సభ్యురాలిగా విజ్ఞప్తి చేశారు.

# ప్రకంపనలు సృష్టించిన షెటర్ల కేటాయింపు వ్యవహారం

- వార్తా పత్రికల్లో ప్రముఖంగా రావడంతో అప్రమత్తం
- రంగంలోకి బల్దియా అధికారులు
- దిద్దుబాటు చర్యలకు ఉపక్రమణ
- లక్కీడ్రా, రిజర్వేషన్ ప్రాధాన్యత ప్రకారమే కేటాయిస్తాం
- ఇందులో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేదు
- కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పేయ్ వివరణ




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ వెనుకల రేకుల కప్పుతో నిర్మించిన షాపుల కేటాయింపు వ్యవహారం పెద్ద దుమారమే లేపింది. ప్రకంపనలు సృష్టించింది. ఇటు అధికారులు హైరానా పడ్డారు. చివరకి వారే రంగంలోకి దిగి దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. బీఆర్ఎస్ నేతలు కొంత ఉక్కపోతకు గురయ్యారు. కొందరు ఆందోళన చెందారు. వీరే ప్రధానంగా అనుచరులకు ఇప్పిస్తున్నారనే వాదన ప్రధానంగా వినిపించింది. ఇందుకు కోసం పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో సీక్రెట్‌గా అనర్హులకు షాపులు అందించేందుకు మున్సిపల్ అధికారులు రంగం చేసినట్లు సోమవారం ప్రముఖంగా వార్త ప్రతికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో అధికారులు రంగంలోకి దిగారు. దిద్దుబాటు చర్యలు ప్రారంభించారు. ఇందులో తమ తప్పేం లేదని స్పష్టం చేశారు. ఇందులో ఏలాంటి అక్రమాలకు తావు లేదని, లక్కీ డ్రా, రిజర్వేషన్ ప్రాధాన్యత ప్రకారమే కేటాయిస్తున్నామని తేల్చి చెప్పారు.

స్మార్ట్ సిటీ ఫండ్స్‌తో ప్రభుత్వ హాస్పిటల్ వెనుకల రేకుల కప్పుతో 126 దుకాణ సముదాయాలు గతంలో నిర్మించారు. ఇది వరకు ఉన్న వీధి వ్యాపారులకు కేటాయించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా ఈ సంవత్సరం ఫిబ్రవరి 20న నలుగురు ఆఫీసర్లతో 75 మంది వీధి వ్యాపారులను గుర్తించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. దీంతో వారు ఒక నివేదిక అందించారు. దాని ప్రకారం 39 మందిని సివిల్ హాస్పిటల్ వెనుకల వ్యాపారం చేసినట్టు గుర్తించారు. దీంతో అనర్హులకు మున్సిపల్ అధికారులు షాపులు అందిస్తున్నారని, తమకు అన్యాయం చేస్తున్నారని భావిస్తూ కొంత మంది వీధి వ్యాపారులు, ఇది వరకు ఆ ఏరియాలో వ్యాపారం చేసిన వారు ఉన్నత న్యాయస్థాన్నాన్ని ఆశ్రయించారు. దీంతో హైకోర్టు 39 మంది వీధి వ్యాపారులకు ప్రాముఖ్యత ప్రకారం అందించాలని, మిగితా 36 మందికి, 51 మందికి తగినంత సమయం వచ్చి లక్కీ డ్రా ద్వారా కేటాయించాలని కోర్టు డైరెక్షన్ జారీ చేసింది. ఈ ఆదేశాల ప్రకారం చర్య తీసుకునే ముందు మరోసారి సరిగా పరిశీలించి సరైన వ్యాపారుల జాబితా ఇవ్వమని మెప్మా టీఎంసీని ఆదేశించారు. దీని ప్రకారం 39 మంది లిస్ట్ సరైనదనిగా పేర్కొని మిగతా 13 మంది లిస్ట్‌ను అధికారులు అందించారనీ, మెప్మా అధికారులు ఇచ్చిన రిపోర్టు ప్రకారం 52 మందికి లక్కీ డ్రా ద్వారా కేటాయించేందుకు మున్సిపల్ కౌన్సిల్ పరిపాలన ఆమోదం ఇచ్చిందని కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పేయ్ ఒక ప్రకటనలో తెలిపారు. వార్త పత్రికల్లో పేర్కొన్న ప్రకారం ఒకే కుటుంబానికి చెందిన వారికి దరఖాస్తు కూడా ఇవ్వని వారికి, బడా వ్యాపారులకు, స్ట్రీట్ వెండర్ కార్డు లేని వారికి షాపుల కేటాయించవద్దని కౌన్సిల్ తీర్మానంలోనే పేర్కొన్నామని స్పష్టం చేశారు. ఎలాంటి తప్పిదాలు లేకుండా షాపులు అందిస్తామని, ఎవరి పట్ల ఎలాంటి పక్షపాతం చూపకుండా లక్కీ డ్రా ద్వారా మాత్రమే రిజర్వేషన్ ప్రాధాన్యత ప్రకారం అర్హులకు షాపులు కేటాయిస్తామని కమిషనర్ వివరణ ఇచ్చారు. ఇందులో ఎలాంటి అవకతవకలకు అసలు అవకాశమే లేదని కమిషనర్ స్పష్టం చేశారు. అధికారులేమో ఇలా చెబుతున్నారు. వాస్తవంగా చూస్తే మాత్రం అసలైన అర్హులకు మాత్రం అన్యాయం జరిగే అవకాశం ఉంది. దీనిపై లోతుగా విచారణ జరిపితే తప్పా అందులో మార్మం మాత్రం బయటపడదు. ఈ నిజాన్ని మాత్రం మున్సిపల్ అధికారులు పెడచెవిన పెడుతున్నారు. ఏదో తుతుమంత్రంగా కాకుండా అసలైన వీధి వ్యాపారులకు న్యాయం జరిగేలా చూడాలని, అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వవద్దని పలువురు అధికారులను కోరుతున్నారు. లేకపోతే అధికారులే ఇబ్బందులు పడాల్సి వస్తుందని సూచిస్తున్నారు. మొత్తానికి గుట్టుచప్పుడు కాకుండా నెరుపుతున్న షాపుల కేటాయింపు వ్యవహారం ఎవరి మెడకు చుట్టుకుంటుందో.. ఎన్ని మలుపులు తిరుగుతుందో.. అసలైన అర్హులకు అందిస్తారా.. లేదా.. చివరకు అనర్హులకే దక్కుతాయా.. వేచి చూడాలి మరి..

### షెటర్ల లీజుపై విచారణకు మేయర్ ఆదేశం

స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా కరీంనగర్ సివిల్ హాస్పిటల్ వెంట నిర్మాణం చేసిన షెటర్లను అనర్హులకు కేటాయించారనే ఆరోపణలపై పత్రికలో వచ్చిన కథనానికి నగర మేయర్ యాదగిరి సునీల్ రావు స్పందించారు. సోమవారం ఆయన నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్‌ని విచారణకు ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.. సంబంధిత విషయంపై లోతుగా విచారణ చేపట్టి అనర్హులు ఉన్నట్లు తెలితే జాబితా నుండి వారిని తొలగించాలని ఆదేశించారు. 52 మంది లబ్ధిదారుల జాబితాలో ఎవరెవరు అనర్హులు ఉన్నారో వారిని గుర్తించాలని.. నిజమైన అర్హులకు (స్ట్రీట్ వెండర్లకు) న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కోర్టు ఆర్డర్ ప్రకారం 52 మంది లబ్ధిదారులను నిర్ణయం చేశారో.. 52 మంది జాబితాలో కూడా పూర్తిస్థాయిలో విచారణ జరిపి.. నిజమైన అర్హులకు మాత్రమే షటర్లను కేటాయించాలని ఆదేశించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో హాస్పిటల్ పహరీని ఆనుకోని ప్రత్యేక నిధులు కేటాయించి 126 షెటర్లను నిజమైన పేద వీధి వ్యాపారుల కోసం మాత్రమే నిర్మాణం చేశామని తెలిపారు. ఇందులో ఎలాంటి అవకతవకలకు, పొరపాట్లకు ఆస్కారం లేకుండా తగిన చర్యలు తీస్కోవాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ గారిని ఆదేశించినట్లు స్పష్టం చేశారు. సంబంధిత షటర్లను పారదర్శకంగా నిజమైన స్ట్రీట్ వెండర్లకే... నగరపాలక సంస్థ లక్కి డ్రా ప్రక్రియ ద్వారా నెంబర్లను కేటాయిస్తుందని...ఈ ప్రక్రియ లో అనర్హులకు చోటు లేకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరారు.

